# Visakhapatnam Port Authority organized the 4th BWNC Meeting

## పోర్టుల అభివృద్ధిపై ద్వైపాక్షిక కమిటీ సమావేశం



**విశాఖపట్నం, ప్రభన్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోర్టులు, ఫెడరేషన్ల మధ్య నాలుగవ ద్వైపాక్షిక చర్చల కమిటీ సమావేశానికి విశాఖ పట్టణం పోర్టు అథారిటీ ఆతిధ్యం ఇచ్చింది. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఆదివారం జరిగిన సమావేశంలో మేజర్ పోర్టుల చైర్‌పర్సన్, ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ (ఐపిఏ) చైర్‌పర్సన్ ఈ సమావేశానికి నేతృత్వం వహించారు. ముఖ్యంగా పలు పోర్టుల్లో పనిచేస్తున్న క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగులకు సంబంధించి వేతన సవరణ అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. విశాఖ పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అన్ని మేజర్ పోర్టుల అభివృద్ధికి సంబంధించిన అంశాలు, విశాఖపట్నం పోర్టులో ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఉద్యోగులందరికీ సంక్షేమాన్ని సమానంగా అమలు చేస్తున్నట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. ద్వైపాక్షికసమావేశానికి ఏర్పాట్ల పై ఫెడరేషన్ లు సంతృప్తి వ్యక్తం చేశాయి. పోర్టు చైర్పర్సన్ డాక్టర్‌ఎం ఆంగముత్తు, సిబ్బందిని వారు ప్రత్యేకంగా అభినందించారు. వేతన సవరణ చర్చలు అర్ధవంతంగా, సమర్ధవంతంగా అమలు చేయటంలో తమ వంతు మద్దతు ఇస్తామని ఫెడరేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## వేతన సవరణపై మేజర్ పోర్టులు, ఫెడరేషన్ల మధ్య చర్చలు



**విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం:** మేజర్ పోర్టులు, ఫెడరేషన్ల మధ్య నాలుగో ద్వైపాక్షిక చర్చల కమిటీ సమావేశానికి విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆతిథ్యం ఇచ్చింది. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో మేజర్ పోర్టుల చైర్ పర్సన్లు, ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ (ఐపిఏ) చైర్‌పర్సన్ ఈ సమావేశానికి నేతృత్వం వహించారు. క్లాస్-3, క్లాస్-4 ఉద్యోగుల వేతన సవరణ అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. తొలుత విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ) చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అతిథులకు సాదర స్వాగతం పలికారు. విశాఖపట్నం పోర్టులో ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఉద్యోగులందరికీ సంక్షేమాన్ని సమానంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశానికి చేసిన ఏర్పాట్లపై ఫెడరేషన్ ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేస్తూ అంగముత్తును, వీపీఏ సిబ్బందిని అభినందించారు. వేతన సవరణ చర్చలు అర్ధవంతంగా జరిగి, నిర్ణయాలను సమర్ధంగా అమలు చేయటంలో తమ వంతు మద్దతు ఇస్తామని వెల్లడించారు.

## 'పోర్టు' ద్వైపాక్షిక చర్చల కమిటీ సమావేశం

**విశాఖపట్నం, జూలై 16:** మేజరుపోర్టులు, ఫెడరేషన్ల మధ్య నాలుగవ ద్వైపాక్షిక చర్చల కమిటీ సమావేశం నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి విశాఖ పోర్టు అథారిటీ ఆతిథ్యమిచ్చింది. పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు అన్ని మేజర్‌పోర్టుల చైర్మన్లు, ఫెడరేషన్ ప్రతినిధులకు సాదరంగా స్వాగతం పలికారు. ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ (ఐపీఏ) చైర్‌పర్సన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగులకు సంబంధించిన వేతనసవరణ అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా విశాఖపోర్టు చైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ.. తమ పోర్టులో ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమాన్ని వివరించారు. ఈ సమావేశ ఏర్పాట్లపై ఫెడరేషన్ ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. వేతన సవరణ చర్చలు సమర్ధవంతంగా నిర్వహించినందుకు అభినందించారు.



చర్చల కమిటీ సమావేశంలో పాల్గొన్న పోర్టు, ఫెడరేషన్ల ప్రతినిధులు

**VISAKHAPATNAM PORT AUTHORITY**
An ISO 9001, ISO 14001, ISO 45001 Certified & ISPS Compliant Port

# మేజర్ పోర్టుల్లోని ఉద్యోగుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న పోర్టు ఛైర్మన్ అంగముత్తు

జగదాంబకూడలి, న్యూస్ టుడే: మేజర్ పోర్టులు, ఫెడరేషన్ల మధ్య నాలుగో ద్వైపాక్షిక చర్చలకు విశాఖ పోర్టు ట్రస్టు ఆతిథ్యమిచ్చింది. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన ఈకార్యక్రమంలో మేజర్ పోర్టుల ఛైర్మన్లు, ఫెడరేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ పోర్టుల్లో పని చేస్తున్న 3, 4వ తరగతి ఉద్యోగులకు సంబంధించిన వేతన సవరణ అంశాలపై చర్చించారు. విశాఖ పోర్టు ఛైర్మన్ ఎం.అంగముత్తు మాట్లాడుతూ పోర్టు ట్రస్టులో ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఉద్యోగులందరికీ సంక్షేమాన్ని సమానంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. వేతన సవరణ అంశాలు పక్కాగా అమలయ్యేలా తమ వంతు మద్దతు ఇస్తామని ప్రకటించారు.

**విశాలాంధ్ర**

OFF ON

# వేతన సవరణపై మేజర్ పోర్టులు, ఫెడరేషన్ల మధ్య చర్చలు



**విశాలాంధ్ర బ్యూరో– విశాఖపట్నం:** మేజర్ పోర్టులు, ఫెడరేషన్ల మధ్య నాలుగో ద్వైపాక్షిక చర్చల కమిటీ సమావేశానికి విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆతిథ్యం ఇచ్చింది. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో మేజర్ పోర్టుల చైర్ పర్సన్లు, ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ (ఐపిఏ) చైర్‌పర్సన్ ఈ సమావేశానికి నేతృత్వం వహించారు. క్లాస్–3, క్లాస్–4 ఉద్యోగుల వేతన సవరణ అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. తొలుత విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ) చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అతిథులకు సాదర స్వాగతం పలికారు. విశాఖపట్నం పోర్టులో ఉద్యోగులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఉద్యోగులందరికీ సంక్షేమాన్ని సమానంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశానికి చేసిన ఏర్పాట్లపై ఫెడరేషన్ ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేస్తూ అంగముత్తును, వీపీఏ సిబ్బందిని అభినందించారు. వేతన సవరణ చర్చలు అర్థవంతంగా జరిగి, నిర్ణయాలను సమర్థంగా అమలు చేయటంలో తమ వంతు మద్దతు ఇస్తామని వెల్లడించారు.